ప్రజాశక్తి

సోమవారం 15 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

జటిలంగానే అతిసార

- వైద్య శిబిరం, జిజిహెచ్‌లో 61 మందికి చికిత్స
- ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లే వారే అధికం
- ఇంటింటి సర్వేతోనే సరిపెడుతున్న అధికారులు
- న్యూఆర్‌ఆర్‌పేటలో సిపిఎం భోజన కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ

సింగ్‌నగర్ 57వ డివిజన్ న్యూఆర్‌ఆర్‌పేటలో అతిసార సమస్య జటిలంగానే ఉంది. ఆదివారం కేర్ అండ్ షేర్ వైద్యశిబిరంలో పది మంది, జిజిహెచ్‌లో మూడు వార్డుల్లో 51 మంది చికిత్స పొందుతున్నారు. రోజుల తరబడి వాంతులు, విరేచనాలతో బాధపడుతూ అస్వస్థతకు గురైన ముగ్గురిని అంబులెన్స్‌లో జిజిహెచ్‌కు తరలించారు. ఉచిత వైద్యశిబిరానికి రాలేక, వచ్చినా సరిగా వైద్యం అందదనే భావనతో ప్రైవేటు వైద్యశాలలకు బాధితులు వెళ్తున్నారు. అతిసారతో పాటు మలేరియా, టైఫాయిడ్, జలుబు, దగ్గు, ఒళ్లునొప్పులు, సీజనల్ వ్యాధులు కూడా ప్రజలను చుట్టుముడుతుంటంతో భయాందోళ చెందుతున్నారు. అధికారులు ఇంటింటి సర్వేకే పరిమితం అవుతూ రికార్డులు నింపడానికే పరిమితమవుతున్నారని ఆర్‌ఆర్‌పేట నివాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేర్ అండ్ షేర్ వైద్య శిబిరం, జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులను సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పరామర్శించారు. బాధితులను అన్ని విధాలా అదుకోవాలని, మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. సింగ్‌నగర్ 57వ డివిజన్ న్యూ ఆర్‌ఆర్‌పేట వాటర్ ట్యాంక్ పక్క వీధిలో సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజన కేంద్రాన్ని బాబూరావు ప్రారంభించారు.

... వార్తలు 5వ పేజీలో

వైద్య సేవల్లో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-విజయవాడ: న్యూఆర్‌ఆర్‌పేటను అతిసార చుట్టుముట్టింది. ఈ క్రమంలో బాధితులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలందించి, సాధారణ స్థాయికి తీసుకురావాల్సిన కర్తవ్యం ప్రభుత్వం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖపై ఉంది. కానీ బాధితులకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. సకాలంలో వైద్యం అందక నీరశించి తీవ్ర అస్వస్థతకు గురై, ఇంటిల్లపాది తీవ్ర భయాందోళనకు గురయ్యేటట్లు వైద్యాధికారుల చర్యలు ఉంటున్నాయి. 57వ డివిజన్‌లోని అజిత్‌సింగ్‌నగర్ పోలీస్టేషన్ పక్క వీధి ప్లాట్ నెంబర్ 1535లో నివశిస్తున్న పిన్నెంటి రాజమ్మ అతిసార బారిన పడింది. (మిగతా 2లో)

వైద్య సేవలపై ఆరా తీస్తున్న సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి మధు

సిపిఎం ఏర్పాటు చేసిన భోజన కేంద్రంలో భోజనం వడ్డిస్తున్న బాబూరావు

ఆర్థిక, విద్యా రంగ సమస్యలపై పోరు



నేడు జగ్గయ్యపేటలో యుటిఎఫ్ 'రణభేరి' ప్రారంభం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఏ ఒక్క సమస్యా పరిష్కారానికి నోచుకోలేదు. విద్యారంగంలో సమస్యలు పరిష్కరించకపోగా ఉపాధ్యాయులను సమాజంలో దోషులుగా చిత్రికరించే పని చేస్తుంది. ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వమే విద్యా వ్యవస్థను బలహీనపరిచింది. ఈ క్రమంలో విద్యా రంగంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా యుటిఎఫ్ 'రణభేరి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎన్‌టిఆర్ జగ్గయ్యపేటలో ఈ నెల 15న జాతా ప్రారంభమై 16 తేదీన కృష్ణాజిల్లాలో కొనసాగనుంది.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. నాణ్యమైన విద్యనందిస్తామని చెబుతూనే ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే (మిగతా 2లో)

ఉద్యమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి 3లో

స్త్రీ శక్తితో సాధికారతకు సరికొత్త ఉత్తేజం 8లో

ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు

భావి తరాలకు ఎంతో స్ఫూర్తినందించి
మనందరికీ ఎన్నో ప్రాజెక్టలనందించిన
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా
ఇంజినీర్స్‌డే శుభాకాంక్షలు...

సిహెచ్. వీర వెంకట సత్య బాపిరాజు
మున్సిపల్ కమీషనర్, మచిలీపట్నం.

బి.కుబియా నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఇ.ఇ.)

డి.ఇ.లు
విన్నకోట లక్ష్మీ రాంప్రసాద్
కృష్ణ
కొల్లూరు వెంకటేశ్వరరావు

ఏ.ఇ.లు
డి.రాజేశ్వరావు
గోపిశెట్టి చంద్రశేఖర్
జె. తేజస్విని
పోలిశెట్టి జ్వాలా దీప్తి
పి. రామలింగా చారి ఇన్చార్జి
ఎం. వెంకటేశ్వరరావు ఎలక్ట్రికల్

మరియు సిబ్బంది

ఇంజినీరింగ్ విభాగం
నగరపాలక సంస్థ, మచిలీపట్నం

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలతో...

భావి తరాలకు ఎంతో స్ఫూర్తినందించి
మనందరికీ ఎన్నో ప్రాజెక్టలనందించిన
సర్. మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి
జయంతి సందర్భంగా ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు...

సిహెచ్. వీర వెంకట సత్య బాపిరాజు
మున్సిపల్ కమీషనర్, మచిలీపట్నం.

మరియు ఆరోగ్య విభాగం సిబ్బంది

చేనేత పార్కు, మ్యూజియం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: విజయవాడ లబ్బీపేట పద్మశాలి భవన్‌లో అఖిల భారత పద్మశాలి సంఘం 5వ కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుండి పద్మశాలి సంఘ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.వి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కండగట్ల స్వామి మాట్లాడుతూ చేనేత బంధు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు 25 వేల ఆర్థిక సహాయం, చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూం యజమానులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మంగళగిరిలో ప్రగడ కోటయ్య పేరుతో చేనేత పార్క్, ఒక చేనేత మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నామినేటెడ్ పదవులు కూడా కల్పించి తమ సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు జి.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు కండగట్ల స్వామి ఆదేశాల మేరకు ఈసారి కార్యవర్గ సమావేశాన్ని విజయవాడలో నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలుస్తూ అనేక పథకాలు అమలు చేస్తోందని, నామినేటెడ్ పదవులు కూడా ఇచ్చి తమ సామాజిక వర్గాన్ని గౌరవిస్తున్నందుకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథ్, రాయలసీమ పద్మశాలి సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర యువజన అధ్యక్షులు బళ్ల పరమేశ్వరరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నీల్‌కమల్ ఫర్నీచర్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్: విజయవాడ నగరలోని అనురాధ ఫర్నిచర్ వారి ఆధ్వర్యంలో నీల్ కమల్ ఫర్నిచర్ షాపును అనురాధ ఫర్నిచర్ షాపు అధినేత మానేపల్లి మాణిక్యాలరావు, లక్ష్మి కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నీ రకాల ఫర్నీచర్‌ను ఆర్డర్లపై సప్లయ్ చేయడం జరుగుతుందన్నారు. ఇంటి అవసరాలకు అనుగుణంగా కావలసిన ఫర్నిచర్‌లు తమ షాపులో అందుబాటులో ఉన్నాయని, నగర ప్రజలు షాపును సందర్శించి ఫర్నీచర్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనురాధ ఫర్నిచర్ షాపు అధినేత మానేపల్లి మాణిక్యాల రావు, లక్ష్మి కుమారి, నీల్ కమల్ ఫర్నిచర్ వ్యాపార సంస్థ అధికారి బి.వేణు గోపాల్, రీజినల్ మేనేజర్ అజిత్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశకి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాదుకు చెందిన చెంచు శ్రీవిద్య రూ.10,116 విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ సిబ్బంది శ్రీ స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

రోగులకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ: మెర్సీ మినిస్ట్రీస్ (జీసస్ క్రిస్ట్ వే ఇంటర్నేషనల్ మినిస్ట్రెస్ అండ్ టీమ్) ఆధ్వర్యంలో రోగులకు ఆదివారం భోజనం పంపిణీ చేశారు. హాస్పిటల్‌లో చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, ఫాస్టర్ సిబ్బంది రోగులకు సేవకులకు సిబ్బంది కి అన్నదానం నిర్వహించారు.

బూడిద డంపు నాదే.. పంచడానికి రా?

జోగి రమేష్‌కు టిడిపి నేత నేత చనుమోలు సవాల్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: బూడిద కాంట్రాక్టుపై మాజీ మంత్రి జోగి రమేష్ వాఖ్యలపై టీడీపీ సీనియర్ నేత చనుమోలు నారాయణ ఘాటు వాఖ్యలు చేశారు. కొండపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూలపాడు బూడిద డంపు నాదే.. దమ్ముంటే పంచడానికి రా? అంటూ సవాల్ విసిరారు. మంత్రి పదవిని వినియోగించుకొని కాజేసిన అగ్రిగోల్డ్ భూములు పేదలకు దారాదత్తం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ చెన్ను బోయిన చిట్టిబాబు, చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్ టీడీపీ సీనియర్ నేత చనుమోలు నారాయణ, రావి ఫణి పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షునిగా విశ్వేశ్వరరావు

ప్రజాశక్తి - తిరువూరు

ఎన్‌టిఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా తిరువూరు పట్టణానికి చెందిన నాగుబండి విశ్వేశ్వరరావు నియమితులయ్యారు. నాగుబండి రామారావు మెమోరియల్ ఆధ్వర్యంలో తిరువూరులోని రామారావు- సామ్రాజ్యం వి కన్వెన్షన్ హాల్‌లో పవర్ లిఫ్టింగ్ జిల్లా స్థాయి పోటీలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా నాయకులు విశ్వేశ్వరరావును జిల్లా గౌరవ అధ్యక్షులుగా నియమించారు. తన తండ్రి నాగుబండి రామారావు మెమోరియల్ ద్వారా పవర్ లిఫ్టింగ్ ప్రయోజనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని విశ్వేశ్వరరావు తెలిపారు.

అనంతరం ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి వచ్చిన పవర్ లిఫ్టర్లకు వివిధ స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కోచ్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-గంపలగూడెం

గంపలగూడెం మండలం పెనుగొలను సమీపంలోని మెట్టగుట్టలో వేంచేసి ఉన్న శ్రీశేషాచల శ్రీనివాసస్వామి, గజలక్ష్మీ అమ్మవారి ఆలయంలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దేవీశరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పంది వెంకట్రావు తెలిపారు. ఆదివారం ఉత్సవాలకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎన్. నారాయణరావు, పి. శివవరప్రసాద్, ఎం. నరసింహామూర్తి, ఎన్. శ్రీనివాసరావు, కె.రామకష్ణ, వి. కష్ణారెడ్డి, వై.విజయకుమార్ పాల్గొన్నారు.

శివాలయం పునర్నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణ సమీపంలోని పాలేటివొడ్డున గల శివ పంచాయతన క్షేత్రం మఠం శివాలయం పునర్నిర్మాణానికి భక్తులు మిట్టపల్లి కృష్ణారావు జ్ఞాపకార్థం ఆయన భార్య విజయలక్ష్మి, కుమారులు కోటేశ్వరరావు, హనుమంతరావు, కుటుంబసభ్యులు సంయుక్తంగా ఆలయ కమిటీ సభ్యులకు రూ.2,01,116 విరాళంగా అందజేశారు.

మొదటిపేజీ తరువాయి

ఆర్థిక, విద్యా రంగ సమస్యలపై పోరు

'యోగాంధ్ర', 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్' అంటూ బోధనకు ఆటంకం కలిగించింది. 'ఎన్రోల్మెంట్ డ్రైవ్'కు పిలుపు ఇచ్చి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేశారు. అదే సమయంలో శిక్షణ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేసింది ప్రభుత్వం. ప్రభుత్వమే ఇలా వ్యవహరిస్తే తల్లిదండ్రులకు తమ బిడ్డలను ప్రభుత్వ బడిలో చదివించాలనే ఆలోచన కలుగుతుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు తాత్కాలిక నియామకాలే తప్ప శాశ్వత నియామకాలు లేని వ్యవస్థగా పర్యవేక్షణా వ్యవస్థ తయారైంది. బదిలీలు, ప్రమోషన్లు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా నేటికి ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లోనే పని చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మూడు నెలలుగా మినిమం టైం స్కేలు టీచర్లకు జీతాలు లేకున్నా పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం విద్యా సంవత్సరం నుంచి పరీక్షల విధానంలో నూతన సంస్కరణలను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్షల కోసం అసెస్మెంట్ బుక్లెట్ను ప్రవేశపెట్టింది. పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాలు, ఓఎంఆర్ షీట్లను ఇందులో పొందుపర్చాలి. టెస్ట్ సమయంలో విద్యార్థులకు అసెస్మెంట్ బుక్లెట్ను ఇచ్చి అందులో జవాబులు రాయించాలి. ఇందులో వచ్చిన మార్కులను ఓఎంఆర్ షీట్లో పొందుపర్చటంతో పాటు స్కానింగ్ను కూడా ఉపాధ్యాయులే చేయించాలి. ఈ బుక్లెట్లో విద్యార్థి ఆధార్, యుడైస్ పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్లనూ వీరే నమోదు చేయాలి. ఈరకంగా ఏడాదిలో సబ్జెక్టుకు 6, 7 తరగతులకు 36, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 42 ఓఎంఆర్ షీట్లు ఉంటాయి. విద్యా సంవత్సరం ముగిసేంత వరకూ జవాబు పత్రాలు వారికొచ్చిన మార్కులను ఇందులో నమోదు చేయాలి. వీటిని పాఠశాలల్లో భద్రపరచాలి. ఇంటికి తీసుకు వెళ్లకూడదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన లీప్ యాప్లో ఐఎంఎల్సీ, స్టూడెంట్స్ కిట్గా మెగా పేటిఎంలను ఉంచారు. దీంతో పాటు పాఠశాలకు ప్రతి నెలా అందిన బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అందులోని నాణ్యతను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలి. ఈ క్రమంలో ప్రభుత్వం పునరాలోచించి అసెస్మెంట్ విధానానికి స్వస్థి పలికి పాత పద్ధతినే కొనసాగించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు.

మరో వైపు విద్యాహక్కు చట్టం, ప్రపంచ బ్యాంక్ సాల్ట్ పథకం అమలు పేరుతో మూడో వంతు ప్రైమరీ స్కూళ్లు ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయి. సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్టు టీచరు స్కూళ్లుగా తయారయ్యాయి. హైస్కూళ్లలో పని చేయాల్సిన స్కూలు అసిస్టెంట్లు సర్‌ఎస్ పేరుతో క్లస్టరు టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారు. అంతర్ జిల్లా బదిలీలలో అవకాశమిచ్చినట్లే ఇచ్చి భార్యా భర్తలు ఒకేచోటకు చేరలేని పరిస్థితులు కల్పించారు. ఒకే మేనేజ్ మెంటులో పనిచేస్తున్నా కోరుకున్న ప్లేసుకు బదిలీ అయ్యే అవకాశం మున్సిపల్ టీచర్లకు లేదు. మున్సిపల్, ట్రైబల్ ఉపాధ్యాయుల సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి తప్ప పరిష్కారం లేదు. అలాగే బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను ఊపిరి ఆడకుండా చేస్తున్నారు. విద్యార్థులకు నాలుగు అక్షరాలు చెప్పాలనే విధంగా కాకుండా ఆన్లైన్, అప్లోడింగ్ కార్యక్రమంగా 'విద్యాశక్తి' కార్యక్రమాన్ని మార్చేసారు. స్వచ్ఛందం అంటూనే ఉపాధ్యాయులను బలవంతంగా నిర్బంధిస్తున్నారు. ఇక పరీక్షల మూల్యాంకనాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చేసారనే వాదన లేకపోలేదు. ప్రతీ సమాచారం ఆన్లైన్ చేయాలంటూ క్రిందిస్థాయి నుండి పైస్థాయి వరకు అధికారులు క్షణక్షణం పెడుతున్న ఒత్తిడి వల్ల ఎంతోమంది ఉపాద్యాయులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. 12వ పిఆర్‌సి కమిషనర్ రాజీనామా చేసి 15 నెలలు గడిచినా మరొకరిని నియమించలేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు డిఎలు పెండింగ్‌లో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ సంఖ్య నాలుగుకి చేరింది. కూటమి వచ్చిన ఈ కాలంలో కనీసం ఒక్క డిఏ కూడా ఇవ్వలేదు. ఇక వేలాది కోట్లుగా పేరుకుపోయిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియదు. సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌గా మార్చేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేసే పరిస్థితి రాష్ట్రంలో లేదు. ఈ నేపథ్యంలో ఆర్థిక సమస్యలతో పాటు విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ 'రణభేరి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం

వాంతులు, విరేచనాలతో నీరశించిన రాజమ్మను కుటుంబ సభ్యులు గత మంగళవారం కేర్ అండ్ షేర్ పాఠశాలలోని ఉచిత వైద్యశిభిరానికి తీసుకొచ్చారు. అయితే ఈమెకు బిపి నార్మల్‌గా ఉందని, వైద్యశిబిరంలో ఇన్‌పేషెంట్‌గా అవసరం లేదని, ఒక సెలైన్ ఎక్కించి అతిసార నివారణకు సంబంధించిన మందులు ఇచ్చి ఇంటికి పంపించారు. ఇంటికొచ్చిన దగ్గర నుంచి వాంతులు, విరేచనాలు ఎక్కువై ఏమి జరుగుతుందోననే భయాందోళన మధ్య కుటుంబ సభ్యులు రాజమ్మను అందుబాటులో ఉన్న ఒక ఆర్‌ఎంపి వద్దకు తీసుకెళ్లి చూపించారు. ఆయన కొన్ని మందులు రాసిచ్చి వాటిని వాడమన్నారు. ఆర్‌ఎంపి సూచించిన మందులు వాడుతున్నా ప్రయోజనం లేకపోవడమే కాకుండా రాజమ్మ మరింత నీరశించిపోయి మంచం మీద నుంచి లేవలేని స్థితికి వెళ్లింది. ఈమెతో పాటు ఐదు సంవత్సరాల మనవరాలు వైష్టవి, కుమార్తెలు సిహెచ్ విజయలక్ష్మి, బి భవానీలు కూడా అతిసార, జ్వరాలతో బాధపడుతున్నారు. శనివారం డివిజన్‌లో పర్యటించిన సిపిఎం నాయకులు రాజమ్మను వైద్య శిబిరం వద్దకు తరలించి వైద్యాధికారులతో మాట్లాడి ఇన్‌పేషెంట్‌గా చేర్పించారు. రాజమ్మ ఏఏ మందులు వాడిందని కుటుంబ సభ్యులను అడగటంతో వారు ఆర్‌ఎంపి రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ (స్లిప్)ను చూపించారు. ఒక్క నిమిషం కూడా ఆగకుండా సదరు జిల్లా వైద్యాధికారులు ఆర్‌ఎంపిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, ఏ అర్హతతో ఆయన వైద్యం చేశాడనే కోణంలో సదరు అధికారులు బెదిరింపులకు దిగారు. దీంతో రాజమ్మ కుమార్తెలు ఒక్క సారిగా షాక్ అయ్యారు. వైద్యం కోసం వైద్య శిబిరానికి వస్తే నార్మల్ బిపి ఉందనే పేరుతో వైద్యం చేయకుండానే వెళ్లిపొమ్మారని ,చేసేది లేక అందుబాటులోఉన్న ఆర్‌ఎంపి వద్దకు వెళ్లామని చెబుతున్నా సదరు జిల్లా వైద్యాధికారి పట్టించుకోకుండా రోగి తరుపున వారిపై బెదిరింపులకు దిగారు.

హాస్టల్ బాలికలకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని స్థానిక భాస్కరపురంలో ఉన్న ది ఎవిలిన్ హెూమ్ ఫర్ గర్ల్స్ హాస్టల్లో 75 మంది బాలికలకు దాతలు తాండ్ర ఈశ్వర ప్రసాద్, రమాదేవి దంపతులు, తమ కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకొని, పదహారు వేల విలువైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, పండ్లను మైత్రీఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. హాస్టల్ వార్డెన్ మణిమార్టిన్, ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్, అధ్యక్షులు వరప్రసాద్, ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్, రామకష్ణ మాస్టారు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రధమశ్రేణి శాఖా గ్రంధాలయానికి గన్నవరం పోలీసు స్టేషన్ ఎస్సై-1 కె శ్రీధర్ రూ.11,000 విలువ చేసే పోటీ పరీక్షల పుస్తకాలను ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు గ్రంధాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అధితిగా పాల్గొన్న శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. తాను చిన్నప్పటి నుండి గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఈ స్థితిలో ఉన్నానని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్, గ్రంథాలయ కమిటీ తరుపున ఎస్సై ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు జి. వి రవిబాబు, రోటేరియన్‌లు జాస్తి విజయభూషణ్ కుమార్, గన్నే వెంకట్రావు, చిమటా రామారావు, జి సురేష్ బాబు, పాఠకులు, గ్రంథాలయ అధికారి కె నాగరాజు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో వృద్ధులకు లయన్స్ క్లబ్ అఫ్ విజయవాడ రూరల్ ఆధ్వర్యంలో బట్టలు, దుప్పట్లు, నగదును ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ విజయవాడ రూరల్ సెక్రెటరీ రావి సురేష్‌బాబు మాట్లాడుతూ 26 సంవత్సరాల ప్రజాసేవ తనకు ఎంతో సంతప్తినిచ్చిందన్నారు. 100పైగా గ్రామాలలో 130పైగా ఉచిత మెడికల్ క్యాంపులు, నిర్వహించి అవసరమయిన వారికి ఉచితంగా మందులు, కళ్ళ ఆపరేషన్లు చేపించి కళ్ళజోడులు ఇచ్చామన్నారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు వై. మదన్ మోహన్,వై. వెంకటేశ్వరరావు(చిన్ని), వల్లే నరసింహారావు, పి.సుబ్బారావు, వై. శ్రీనివాసరావు వెంకటేష్, పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-చల్లపల్లి : కూటమి ప్రభుత్వంలో ప్రధాన రహదారుల అభివద్ధికి కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామస్థులు, పీఏసీఎస్ అధ్యక్షులు పరుచూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం బుద్ధప్రసాద్‌ను కలిసి తమ గ్రామ ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపాదనలు పంపి ఉన్నాయని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే రోడ్డు నిర్మిస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో మరిన్ని రోడ్ల నిర్మాణానికి కషి చేస్తున్నట్లు తెలిపారు.

ఉద్యమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి

- సిఐటియు కృష్ణాజిల్లా ముగింపు సభలో రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : కార్మిక సంఘాలతోపాటు స్థానిక సంఘాలను కూడా కలుపుకొని ప్రజాతంత్ర ఉద్యమాలలో భాగస్వాములను చేయడం ద్వారా ప్రజల మద్దతు సంపాదించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఆదివారం కష్ణాజిల్లా సిఐటియు 12 మహాసభలు ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ధరల పెరుగుదల, ప్రభుత్వ వ్యవస్థల్ని ప్రైవేట్ పరం చేయడం, విద్యుత్ బారాలు మోపడం లాంటి సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి సిఐటియు ప్రతినిధులు వారితో మమేకం కావాలన్నారు. గడపగడపకు సిఐటియు విధానం తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయడం ద్వారా వారందరినీ విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా మహాసభలకు స్వచ్ఛందంగా తరలివచ్చేలా కృషి చేయాలి అన్నారు. కష్ణ జిల్లాలో గుర్తించిన 146 మంది అంతర్గత కార్మికులను శిక్షణా తరగతులకు రప్పించడం ద్వారా వారిలో ఉద్యమస్ఫూర్తిని కలిగించాలన్నారు. అనంతరం కృష్ణాజిల్లా సిఐటియూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కళ్ళ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మాదల వెంకటేశ్వరరావు, కోశాధికారి గా పరుచూరి ధనశ్రీ, మరో 19 మంది ఆఫీస్ బేరర్ లుగా ఎన్నుకున్నారు.

సభలో మాట్లాడుతున్న ఏవి నాగేశ్వరావు

పాలస్తీనాపై దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పాలస్తీనాపై దాడికి నిరసనగా ర్యాలీ

మహాసభలు ముగింపు అనంతరం అగ్రరాజ్యం అమెరికా అండతో ఇజ్రాయిల్ పాలస్థినాపై దాడులు చేయడాన్ని ఖండిస్తూ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీగా బస్టాండ్ వరకు తరలివెళ్లారు.అనంతరం అక్కడ మాట్లాడారు. సిఐటియు అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై నరసింహారావు, మహమ్మద్ కరిముల్లా, ఓడుగు గంగాధరరావు, మర్రపు పోలినాయుడు, ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, సిఐటీయు జిల్లా కోశాధికారి పరుచూరి ధనశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వంట మనిషిపై దాడి ఘటనలో విచారణ

విద్యార్థులను ప్రశ్నిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : హాస్టల్లో మద్యం తాగారా? లేదు.. వంట మనిషి కాసిమ్మను కొట్టారా.. లేదు.. వంట మనిషి కుమారుడు మరో వ్యక్తి తాగి వచ్చి హాస్టల్లో హడావుడి చేశారని పిల్లలు చెప్పినట్లు అధికారులు విచారణలో తేల్చారు. గన్నవరం మండలం గొల్లనపల్లి హైస్కూల్ ఆవరణలో ఉన్న బాలుర హాస్టల్లో వంట మనిషి కాసిమ్మపై విద్యార్థులు దాడి చేసిన ఘటనపై ఆదివారం సోషల్ వెల్ఫేర్ డి.డి షేక్ సాహిద్, గన్నవరం సీఐ బి.వి శివప్రసాద్, తహసిల్దార్కె. వెంకట శివయ్య హాస్టల్లో ప్రత్యేక విచారణ జరిపారు. ఈ హాస్టల్లో మొత్తం 30 మంది విద్యార్థులు ఉండగా వారిని పిలిచి వంట మనిషి కాసిమ్మను కొట్టింది ఎవరనీ, హాస్టల్లో మద్యం తాగుతుందెవరో చెప్పాలని ప్రశ్నించగా మేం ఎవరిని కొట్టలేదని, మందు ఎవరూ తాగడం లేదని వారు చెప్పారు. పిల్లల మధ్య ఓ విషయంపై తోపులాట జరిగిందని, ఈ తోపులాటలో కాసిమ్మ కిందపడిపోయిందని, ఆమె ఫోన్ చేయడంతో (వంట మనిషి) కుమారుడు, మరో వ్యక్తి ఇద్దరు మందు తాగి వచ్చి హాస్టల్లో హడావిడి చేశారని పిల్లలు చెప్పినట్లు అధికారులు తెలిపారు. కావాలని వంట మనిషి మీడియాలో హడావుడి చేయించిందని డి.డి తెలిపారు. ఇదిలా ఉండగా సిఐ శివ ప్రసాద్ చెబుతూ.. హాస్టల్లోని వంట మనిషి కాసిమ్మ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ డబ్ల్యూ ఓ రాంబాబు, గొల్లనపల్లి హైస్కూల్ హెచ్ఎం జగదీశ్వరరావు పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది అహ్మద్ రజా మృతి

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది, మచిలీపట్నం కార్పొరేషన్ మాజీ స్టాండింగ్ కౌన్సిల్ అహ్మద్ రజా(60) ఆదివారం ఉదయం మృతిచెందారు. ఆంధ్ర జాతీయ కళాశాలలో డిగ్రీ చదివిన అనీష్ హిందూ లా కాలేజీలో 1990లో లా డిగ్రీ పొందారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. మాజీ ప్రభుత్వ న్యాయవాది కాళీపట్నపు సుందర రామ మూర్తి వద్ద జూనియర్‌గా పనిచేశారు. అనేక సివిల్ క్రిమినల్ కేసులు వాదించి పేదల పక్షాన న్యాయాన్ని పొందటంలో అనీష్ తనకంటూ మంచి పేరు సంపాదించుకున్నారు. మచిలీపట్నం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా పలు కేసులలో విజయం సాధించారు. ముఖ్యంగా మైనార్టీ హక్కులు పరిరక్షణ కోసం కషి చేశారు. ఆదివారం ఉదయం దేశాయిపేట ముస్లిం స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. ఆనీష్ మతుదేహానికి పలువురు రాజకీయ పార్టీ నాయకులు, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి : నందమూరి సుహాసిని

ప్రజాశక్తి ఉయ్యూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సంతోషం, సంతృప్తి కన్పిస్తుందని దివంగత హరికృష్ణ కుమార్తె నందమూరి సుహాసిని అన్నారు. ముదునూరులో ఆదివారం మాజీ సర్పంచ్, టీడీపీ నాయ కుడు మొవ్వ జ్ఞానశేఖర్ తండ్రి, సీనియర్ టీడీపీ నాయకుడు రామారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటం వద్ద సుహాసినీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో తాను పర్యటిస్తున్నానని, గత ప్రభుత్వంలో కన్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సక్ర ˜మంగా అమలు జరుగుతున్నాయని ప్రజలు తెలియ జేస్తు న్నారని వివరించారు. ముదునూరు సర్పంచ్ మె ఎవ్వ వెంకటనాగలక్ష్మి. ఉయ్యూరు చైర్మన్ వి. సత్యనా రాయణ, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి. ఏఎంసి చైర్మన్ కొండా ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

బైక్‌ల నుండి అధిక శబ్దాలు చేస్తే చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలో బుల్లెట్ లాంటి ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తొలగించి భారీ శబ్దాలు సృష్టిస్తే సహించేది లేదని గుడివాడ డియస్‌పి ధీరజ్ వినీల్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఆవరణలో బుల్లెట్ వాహనాల ద్వారా అత్యధిక శబ్దాలు చేస్తున్న వాహనాల సైలెన్సర్లు తొలగించి వాటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎస్సై పూడి నాగరాజు, సిబ్బంది తనిఖీలు చేసి శబ్దాలు వస్తున్న వాహనాలను గుర్తించి వాటి సైలెన్సర్లను మెకానిక్ సాయంతో తొలగించినట్లు తెలి పారు. వాహన దారులకు సూచనలు చేసి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ట్రాఫిక్ ఏఎస్సై శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కలెక్టరేట్ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు.

నాంచారమ్మ మృతికి నివాళి

ప్రజాశక్తి-కోడూరు : టిడిపి నేత బత్తుల శ్రీహరి తల్లి బత్తుల నాంచారమ్మ (60) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం కోడూరు 7వ వార్డులో శ్రీహరి నివాసం వద్ద నాంచారమ్మ భౌతికదేహాన్ని కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శ్రీహరి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టిడిపి నాయకులు పిల్లి మల్లికార్జునరావు, వేముల వెంకటేశ్వరరావు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఏచూరి జీవితం ఆదర్శణీయం

ప్రజాశక్తి-గన్నవరం : సిపిఎం నేత సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ గన్నవరం మండలం ధావాజీ గూడెంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈ సభకి విజ్ఞాన కేంద్రం బాధ్యులు అనుమోలు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో ఏచూరి విలక్షణమైన నేత అని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు. యూపీఏ వన్ ప్రభుత్వంలో దేశంలో ఉన్నటువంటి పేద వర్గాలకు ఎటువంటి చట్టాలను తీసుకురావడానికి ప్రధానమైన భూమిక పోషించినట్టు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలు దిగజారిపోతున్నాయని, ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన నేతలు వారి సమస్యలను పట్టించుకోకుండా సొంత ఎజెండా చూసుకుంటున్నారని విమర్శించారు. అటువంటి పరిస్థితుల్లో సిపిఎం పేద ప్రజలను అంటిపెట్టుకొని ప్రజా ఉద్యమాల్ని చేస్తుందన్నారు. పేదల కోసం పని చేసిన సీతారాం ఏచూరి భౌతికంగా లేకున్నా ఎప్పటికీ జనం గుండెల్లో జీవించి ఉంటా రన్నారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తదిత రులు పాల్గొన్నారు. తొలుత ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.

గొయ్యి పూడ్చండి...

ప్రజాశక్తి-ఉంగుటూరు : నిరంతరం రద్దీగా ఉండే ఉయ్యూరు - తేలప్రోలు ఆర్ అండ్ బి రహదారిలో ఉంగుటూరు మండలం నందమూరు వద్ద అగాథంలా ఏర్పడిన గొయ్యి వాహన దారులకు ప్రాణ సంకటంగా మారింది. గోయ్యి పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం కుందేరు గ్రామం ఊరిచివర కోడిపందేలు నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారంలో కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్ఐలు సందీప్, తాతచార్యులు, ఉయ్యురు రూరల్ ఎస్ఐ సురేష్ వారి సిబ్బందితో కలిసి కోడిపందాలు నిర్వహించే ఎనిమిదిమందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10,300 రూపాయల నగదు, రెండు కోడిపుంజులు, రెండు కోడి కత్తులు, 11 బైక్ లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్ఐ సందీప్ తెలిపారు. మండలంలో ఎవరైనా పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కంచికచర్లలో భారీ వర్షం

ప్రజాశక్తి-కంచికచర్ల :కంచికచర్ల మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి మబ్బులు పట్టి చల్లటి గాలి వీచింది. సాయంత్రం సుమారు గంట పాటు వర్షం కురిసింది. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ పూర్తి కాగా, రబీ సీజన్ పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పెసర, మినుము, మొక్కజొన్న పంటలు చేతికొచ్చాయి. ఖరీఫ్ సీజన్ పూర్తి కావటంతో పొలాలు దుక్కులు దున్నే పనిలో రైతులు బిజీగా ఉన్నారు. అలాగే ఆదివారం కురిసిన వర్షానికి వరి పంటకు కూడా చాలా ఆశాజనకంగా ఉంటుందని రైతులు అంటున్నారు.

టిటిడి కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తిరుమల తిరుపతి దేవస్థానంలోని లడ్డు, ప్రసాదాల తయారీ విభాగంలో పనిచేస్తున్న బ్రాహ్మణులను వెంటనే పర్మినెంట్ చేయడమే కాకుండా వారికి అవసరమైన ఆరోగ్య బీమాను తక్షణమే కల్పించాలని ధార్మిక పరివార్ జాతీయ అధ్యక్షుడు వివి రామారావు, ధార్మిక పరివార్, బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపకులు బాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం విజయవాడలోని సత్యనారాయణపురం వద్ద ధార్మిక పరివార్, బ్రాహ్మణ సంక్షేమ వేదిక అధ్వర్యంలో 146 నదీ జలాల మహా రుద్రాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలోని లడ్డు, ప్రసాదాల తయారీ విభాగంలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న బ్రాహ్మణుల సమస్యలను పరిశీలించి, దశాబ్దాలుగా తాత్కాలిక ఉద్యోగులుగా ఉన్న వారిని వెంటనే పర్మెంట్ చేయడమే కాకుండా వారికి అవసరమైన ఆరోగ్య బీమాను తక్షణమే కలిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో వి రాధిక, యన్ఆర్ఐ విభాగపు కార్యదర్శి, ధార్మిక పరివార్, బ్రాహ్మణ సంక్షేమ వేదిక - శ్రీ బాల శ్రీనివాస్, వ్యవస్థాపకులు, ధార్మిక పరివార్, బ్రాహ్మణ సంక్షేమ వేదికతో పాటూ టిటిడి పోటులో పని చేస్తున్న బ్రాహ్మణ కార్మికులు పాల్గొన్నారు.

కర్మల భవన్‌ను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రతి నియోజకవర్గంలో "బ్రాహ్మణ భవన్", కర్మల భవన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజయవాడ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, ఎపి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రస్తుత గౌరవ అధ్యక్షులు కొప్పరపు బలరామ కృష్ణమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో హనుమాన్ పేట, శ్రీ రాజరాజేశ్వరీ కళ్యాణ మండపం, శ్రీ శంకర మఠంలో ఎపి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ బ్రాహ్మణులు రాజకీయంగా ఎదిగి సమాజ సేవ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్, ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు గాలి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, శ్రీవేదం హరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమామహేశ్వర రావు, తిరుపతి వేదం హరిప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ హరనాథ్ పాల్గొన్నారు.

సైడ్ కాలువ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -విజయవాడ సిటీ :స్థానిక 44 డివిజన్ లేబర్ కాలనీలోని ఆరు బిల్డింగుల వద్ద తొమ్మిది లక్షల 35 వేల రూపాయల వ్యయంతో నూతనంగా సైడ్ కాలువల నిర్మాణం ప్రారంభించినట్లు 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. ఆదివారం ఈ పనులను కార్పొరేటర్ రత్నకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లేబర్ కాలనీలోని ఆరు బిల్డింగుల వద్ద చిన్నపాటి వర్షానికే మురుగునీరు రోడ్లపైకి వచ్చేసి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన ఇక్కడ సైడ్ కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు, సత్యనారాయణ సింగ్, హరికృష్ణ, సాయి రెడ్డి, హరికృష్ణ, శెటు శీను, సుధాకర్, బుజ్జి, విఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆర్కే ప్రసాద్, కాంట్రాక్టర్ నరసింహారావు, పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి : డివి కృష్ణ

• పలుచోట్ల ఏచూరి వర్ధంతి

వత్సవాయిలో ఏచూరి వర్ధంతి సభలో మాట్లాడుతున్న డివి కృష్ణ

నందిగామలో ఏచూరికి నివాళులర్పిస్తున్న నేతలు

వత్సవాయి : దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు ఐక్యంగా పోరాడాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో బొగ్గవరపు వెంకటేశ్వరావు విజ్ఞాన కేంద్రంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో డివి కృష్ణ పాల్గొని మాట్లాడారు. తొలుత ఏచూరి చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా తొలి అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు, బిల్లా విశ్వనాథం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం, పేదరికం పెరిగిందన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతుల అప్పుల్లో కూరుకుపోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏచూరి స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొగ్గవరపు వెంకట రాజారావు, యుటిఎఫ్ జిల్లా నాయకులు సామినేని శ్రీనివాసరావు, పిహెచ్ శ్రీనివాసరావు, మండపూడి చంద్రశేఖర్, మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి బి రాము వందన సమర్పణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని రమేష్, రాయల సుదర్శనం, పెంటి కోటేశ్వరావు, కంచర్ల కొండయ్య, నాగరాజు, ఎస్ కే నాగులు మేరా, ఏసు పోగు వెంకటరత్నం, కనకపుడి పటేల్, పాల్గొన్నారు. **నందిగామ** :కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సిపిఎం ఎన్టీఆర్ సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్ అన్నారు. ఉమా కాలనీ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. తొలుత నేతలు ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్, సయ్యద్ ఖాసీం, జి. గోపినాయక్, బి లాజర్, మల్లయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, దాన, గంగాధర్ పాల్గొన్నారు.

తిరువూరు :పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి ప్రజల హదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, జిల్లా సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి అన్నారు. ఏచూరి ప్రథమ వర్ధంతిని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించారు. ఏచూరి చిత్ర పటానికి సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజా ఉద్యమాల్లో సీతారాం ఏచూరి పాత్ర, మార్క్సిజం పట్ల ఆయనకున్న నిబద్ధతపై ప్రజా నాట్యమండలి కళాకారులు ఎస్.వెంకటేశ్వర్లు, పి.తులసీరాణి, రాజేశ్వరి, బుజ్జి ఆలపించిన గేయాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బి. వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీనివాసరావు, ఎస్ కుమారి, ఆకుల రవి, నాగుల మీరా, ఎం.చింతయ్య పాల్గొన్నారు.

తిరువూరులో నివాళులర్పిస్తున్న నేతలు

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని పోచంపల్లి గ్రామంలో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ఐదుగురు బాధితులకు సిఎం సహాయ నిధి నుండి రూ.2,66 704 లక్షలు మంజూరయ్యాయి. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సిఫార్సు మేరకు ఈ నిధులు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులను ఎమ్మెల్యే తాతయ్య ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పింగళ రామకష్ణారెడ్డి, కామిరెడ్డి శ్రీనివాసురెడ్డి, చింతారెడ్డి వెంకట నర్సిరెడ్డి, గోళ్ళ నాగరాజు, రాయపాటి విజయకుమార్, పులగం రాంబాబు, కనపర్తి బాలకష్ణ, గద్దల నాగరాజు, కనపర్తి శివకష్ణ, రాయపాటి బాలయేసు, కోట పాపరావు, మార్కపూడి సాయి తదితరులు పాల్గొన్నారు.

నగర కులస్తులు చట్టసభల్లో రాణించాలి : మేయర్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : నగర కులస్తులు అనైక్యత కారణంగానే రాజ్యాంగబద్ధ పదవులకు దూరమవుతున్నారని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం చిట్టినగర్లోని నగరాల కళ్యాణ మండపంలో శ్రీ నగరాలు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ నగరాలు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు నూతనంగా నియమించిన చైర్మన్, డైరెక్టర్లకు ఆత్మీయ సత్కార కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సంఘం అధ్యక్ష్యులు నల్లాన సూర్యారావు అధ్యక్షత వహించగా, వ్యవస్థాపక అధ్యక్ష్యులు ఎన్.వి.రావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నగర కులస్తులు ఐక్యంగా ఉంటే చట్టసభల్లో రాణించవచ్చని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ నగర కులస్తులు రాజకీయ చైతన్యవంతులని తెలిపారు. జనసేన నేత పోతిన మహేష్ మాట్లాడుతూ నగరాల సామాజికవర్గానికి రాజకీయాలలో ఉజ్వల భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్వరావుతోపాటు 15 మంది డైరెక్టర్లకు, బ్రాహ్మణ వీధిలోని బుద్ధువారి దేవస్థానం కమిటీ చైర్మన్ పిళ్ళా సుదర్శనరావు, విశాఖపట్నం, మధురవాడకు చెందిన పాక్స్ చైర్మన్ పోతిన ప్రసాద్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ అడ్డూరి లక్ష్మీ, సిపిఐ విజయవాడ నగర బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్ష్యులు బెవర శ్రీనివాసరావును సన్మానించారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం నిధులు దుర్వినియోగం !

ప్రజాశక్తి-ఏ.కొండూరు : మండల కేంద్రమని ఏ కొండూరులో రైతు ఉత్పత్తిదారుల సంఘం గోడౌన్ నిర్మాణానికి 2022- 2023 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన రూ.2,62,500ల నిధులను రైతు ఉత్పత్తిదారుల సంఘం సీసీ దుర్వినియోగం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులు తమ ఉత్పత్తులైన గొర్రెలు, మేకలను అమ్ముకోవడానికి మండల కేంద్రమైన ఎ.కొండూరులో ప్రభుత్వం సేకరించిన సుమారు రూ.20 సెంట్లు స్థలంలో గోడౌన్ నిర్మాణానికి డిపార్ట్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ ద్వారా రూ.11.25 లక్షలు మంజూరైంది. గోడౌన్ నిర్మాణం ప్రారంభించిన కాంట్రాక్టర్ నిర్మాణం మధ్యలో తనకు రావలసిన బిల్లులను తీసుకొని మిగిలిన సగం నిర్మాణం బాధ్యతలను మరో సబ్ కాంట్రాక్టర్‌కు అప్పగించాడు. అయితే, సబ్ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించక ముందే రైతు ఉత్పత్తిదారుల సంఘం సిసిగా ఉన్న ఉద్యోగి గోడౌన్ నిర్మాణానికి సంబంధించిన నిధులను 2023లో రూ.2,62,500లను డ్రా చేసుకోవడంతో సబ్ కాంట్రాక్టర్ గోడౌన్ నిర్మాణాన్ని నిలిపివేశారు. గోడౌన్ నిర్మించాలని హార్టికల్చర్ అధికారులు సబ్ కాంట్రాక్టర్‌ను అడగ్గా సిసి డ్రా చేసుకున్న నిధులను జమ చేస్తేనే గోడౌన్ నిర్మాణం చేపడతానని చెప్పడంతో హార్టికల్చర్ అధికారులతోపాటు గత రైతు సేవా సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు సిసిని సంప్రదించగా పొంతనలేని సమాధానాం చెబుతూ నిధులు జమ చేయకుండా కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కలగజేసుకొని రైతు సేవా కేంద్రం గోడౌన్ నిర్మాణానికి మంజూరైన నిధులను దుర్వినియోగం చేసిన సిసిపై విచారణ జరిపి చర్యలు తీసుకొని గోడౌన్ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు

వసంతను విమర్శించే అర్హత జోగికి లేదు : టిడిపి

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌ను విమర్శించే అర్హత జోగి రమేష్‌కు లేదని టిడిపి నాయకులు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం వారు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో ఎమ్మెల్యే వసంత నడుపుతున్నారని, అలాంటి ఎమ్మెల్యేను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రిగా ఉన్న కాలంలో బూడిద మట్టిపై సంపాదించింది నిజం కాదా అని జోగి రమేష్‌ను నిలదీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జటిలంగానే అతిసార

ప్రజాశక్తి-విజయవాడ : సింగ్‌నగర్ 57వ డివిజన్ న్యూఆర్‌ఆర్‌పేటలో అతిసార సమస్య జటిలంగానే ఉంది. ఆదివారం కేర్ అండ్ షేర్ వైద్యశిబిరంలో పది మందికి చికిత్స అందిస్తున్నారు. జిజిహెచ్‌లో మూడు వార్డుల్లో 51 మంది చికిత్స పొందుతున్నారు. 17 మందిని డిశ్చార్జి చేశారు. రోజుల తరబడి వాంతులు, విరోచనలతో బాధపడుతూ అస్వస్థతకు లోనైనవారిలో ముగ్గురిని ఆదివారం అంబులెన్స్‌లో జిజిహెచ్‌కు తరలించారు. ఉచిత వైద్యశిబిరానికి రాలేక, వచ్చినా సరిగా వైద్యం అందదనే భావనతో అప్పటికప్పుడే అప్పు చేసి ప్రైవేటు వైద్యశాలలకు బాధితులు వెళ్తున్నారు. అతిసారతో పాటు మలేరియా, టైఫాయిడ్, జలుబు, దగ్గు, ఒళ్లనొప్పులు, సీజనల్ వ్యాధులు కూడా ప్రజలను చుట్టుముడు తున్నాయి. అనేక మంది ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతూ లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మరొక వైపు గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పారిశుధ్యం లోపించి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు అతిసార, ఇటు వైరల్ జ్వరాలను సమగ్రంగా గుర్తించడంతో పాటు ఇళ్లల్లో బాధపడే వారు ప్రైవేటు వైద్యశాలలకు తరలివెళ్లకుండా ఎక్కడికక్కడ వాహనాల ద్వారా వైద్యశిబిరాలకు తరలించడం, అదనంగా శిబిరాలను ఏర్పాటు చేసి, మందులు, పరీక్షలు, వైద్యసిబ్బంది సంఖ్యను పెంచేసి, మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏ విధమైన ఆదరణ లేక ఇళ్లకే పరిమితమై తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న వారిని ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి, వైద్యశిబిరానికి తరలించే పరిస్థితి ఉండటంలేదు. అధికారులు ఇంటింటి సర్వేకే పరిమితం అవుతూ రికార్డులు నింపడానికే పరిమితమవుతున్నారని ఆర్‌ఆర్‌పేట నివాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సిఎం చంద్రబాబు రాజీనామా చేయాలి

- వైద్యశిబిరాన్ని పరిశీలించిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజారోగ్యాన్ని కాపాడలేని సిఎం చంద్రబాబు తన పదవికి రాజీనామా చేయాలని పలువురు వైసిపి నేతలు డిమాండ్ చేశారు. ఇప్పటికయినా డయేరియా బాధితుల పట్ల ప్రభుత్వం స్పందించకపోతే వైయస్సార్సీపీ తరపున గవర్నర్‌ని కలిసి ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారన్నారు. ఎన్టీఆర్ జిల్లా వైయస్సా ర్సీపీ అధ్యక్షులు దేవినేని అవినాశ్, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, మొండితోక జగన్‌మోహన్ రావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , ఇతర నాయకులు న్యూ రాజరాజేశ్వరి పేటలో ఆదివారం పర్యటించి డయేరియా బాధితులను పరామర్శించి, అక్కడ జరుగుతున్న వైద్యాన్ని పరిశీలించారు. పలు ఇళ్లల్లో డయేరియాతో బాధపడుతున్న వారిని పలకరించి, ప్రభుత్వంనుంచి అందుతున్న వైద్యపరిస్థితిపై కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో ప్రజారోగ్యాన్ని కూటమి సర్కార్ గాలికొదిలేసిందని, తక్షణమే విజయవాడ 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరిపేటలో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించి డయేరియా నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ, పలువురు కార్పొరేటర్లు, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, నాయ కులు ఎస్‌కె ఆసిఫ్, పోతిన మహేష్, అవుతు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

- అతిసార బాధితులకు సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు పరామర్శ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ న్యూ ఆర్‌ఆర్‌పేటలో అతిసారను నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ఇప్ప టికైనా తక్షణమే మరో నాలుగు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు డిమాండ్ చేశారు. 57వ డివిజన్‌లోని కేర్ అండ్ షేర్ పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. శిబిరంలో అందుతున్న వైద్యం గురించి బాధితులు, డాక్టర్లను మధు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అనంతరం మధు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు రంగంలోకి దిగి అతిసార బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యట నలకు, పేపరు ప్రకటనలకు పరిమితం కాకుండా బాధితులను చిత్తశుద్ధితో ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబానికి రూ.పది లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలన్నారు. నగర వ్యాప్తంగా మంచినీటి పైప్‌లైన్లు దెబ్బతిన్నాయని, మరీ ముఖ్యంగా గతేడాది వచ్చిన బుడమేరు వరద కారణంగా సింగ్‌నగర్ ప్రాంతంలోని ఆయా డివిజన్లలో మంచినీటి పైప్‌లైన్లు, డ్రైయినేజి వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నాయని, ఏడాది అవుతున్నా ఎటువంటి మరమ్మతు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. 57వ డివిజన్‌లో 15 వేల మంది నివశిస్తున్నారని, మంచినీటి పైప్‌లైన్లను నిర్వహణ సరిగా లేనందున నీటి కాలుష్యం జరిగి అతిసార వ్యాపించిందన్నారు. ప్రభుత్వం అతిసార రోగులకు ఒక సెలైన్ ఎక్కించి ఇంటికి పంపించడం సరికాదని, మెరుగైన వైద్యంతో పాటు బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె దుర్గారావు, నాయకులు టి ప్రవీణ్, ఎస్‌కె పీరు, ఎం బాబూరావు, సిహెచ్ శ్రీనివాస్, టి శ్రీను, వై సుబ్బారావు, పి వెంకటరెడ్డి, మొహిద్దీన్ పాల్గొన్నారు.

అతిసార బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజరాజే శ్వరిపేట ప్రాంతానికి చెందిన అతిసార బాధితులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు ఆదివారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా రాజరాజేశ్వరిపేటలో అతిసారతో వందలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. అతి సార బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకో వాలని కోరారు. నాలుగు రోజులైనా వాస్తవాలను ఇప్ప టికీ ప్రజలకు ప్రభుత్వం తెలియజేయడం లేదన్నారు.

ఏం జరుగుతుందో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటనలతో హడావుడి తప్ప ప్రజలకు అందాల్సిన సదుపాయాలు మాత్రం అందించడం లేదన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మూడు వార్డుల్లో దాదాపు 51 మంది అతిసార లక్షణాలతో చికిత్స పొందుతు న్నారన్నారు. చాలా మంది రోగులకు ప్రాథమిక వైద్యం అందించి పంపించడం వల్ల అదే లక్షణాలతో తిరిగి మరలా వైద్యం కోసం ఆసుపత్రిలో చేరాల్సి వస్తోందన్నారు. తీవ్ర లక్షణాలతో బాధపడుతున్న వారికి అత్యవసర, మెరుగైన వైద్యం వేగంగా అందేలా చూడాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుంటున్న వారికి వైద్య ఖర్చులు ప్రభుత్వం తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. అతిసార తీవ్రత పెరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. ప్రజల్లో ఉన్న ఆందోళనను తగ్గించి భరోసా కల్పించాలన్నారు. గత నాలుగు రోజులుగా దుకా ణాలు మూసివేయించటం, పనులకు వెళ్లలేకపోవడం, నిత్యావసరాలు అందు బాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆహారం, వైద్యం, మంచినీరు, నిత్యావసర సరుకులు అందించేం దుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పి.కృష్ణ, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.క్రాంతి, రాజరాజేశ్వరీ పేట సిపిఎం నాయకులు ఎం.వి.రమణ, టి.శ్రీను, తూర్పు నాయకులు గురుమూర్తి, రాజు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో 600 మందికి భోజనం

ప్రజాశక్తి-విజయవాడ: సింగ్‌నగర్ 57వ డివిజన్ న్యూ ఆర్‌ఆర్‌పేట వాటర్ ట్యాంక్ పక్క వీధిలో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం భోజనం ఏర్పాటు చేశారు. గత నాలుగు రోజుల నుంచి డివిజన్‌లో పర్యటించిన సిపిఎం నేతలు అనేక కుటుంబాలు వంట చేసుకోలేని పరిస్థితుల్లో ఉండటాన్ని గమనించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధుతో పాటు సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు, ఇతర నాయకులు భోజనం కేంద్రం ఏర్పాటుకు పనులు పూర్తి చేశారు. ఈ క్రమంలో ఎసిపి స్రవంతిరామ్, సిఐలు లక్ష్మీనారాయణ, మురళీకృష్ణ, ఆహార కల్తీ నిరోధకశాఖ జిల్లా అధికారి బి.శ్రీనివాస్, ఎఎంఒహెచ్ డాక్టర్ బాబూశ్రీనివాస్‌తో పాటు 30 మందికి పైగా పోలీసులు రంగంలోకి దిగి సిపిఎం నాయకులతో వాగ్వివాదానికి దిగారు. ప్రస్తుత పరిస్థితుల్లో భోజనం కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేయడానికి వీల్లేదని ఆయా శాఖల అధికారులు చెప్పారు. ప్రజల విజ్ఞప్తి మేరకే భోజన కేంద్రం ఏర్పాటు చేశామని, ఎటువంటి ఇబ్బంది రాని రీతిలో కేంద్రాన్ని

నిర్వహిస్తామని నాయకులు చెప్పారు. గత వారం రోజుల నుంచి పలు కుటుంబాలు ఆహారం, మంచినీరు లేక ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు ఎదురైనా ప్రస్తుతం భోజనం కేంద్రం పెట్టి తీరుతామని మధు స్పష్టం చేయడంతో చేసేది లేక ఆయా శాఖల అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు. భోజన కేంద్రాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు చిగురుపాటి బాబూరావు ప్రారంభించి ఆయనే స్వయంగా జనానికి వడ్డించారు. ఈ కేంద్రం ద్వారా సుమారు 600 మందికి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి ప్రవీణ్, ఎస్‌కె పీరు, సిహెచ్ శ్రీనివాస్, ఎం బాబూరావు, టి శ్రీను, వై సుబ్బారావు, పి వెంకటరెడ్డి, మోహిద్దీన్ పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజనాలు

మూసివేసిన దుకాణాలు

నందిగామలో విష జ్వరాలు

● ఆస్పత్రులకు క్యూ కడుతున్న రోగులు

ప్రజాశక్తి- నందిగామ

నందిగామలో విష జ్వరాలు విజృంభిస్తుండటంతో రోగులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులలో విష జ్వరాలు, జలుబు, దగ్గు, తలనొప్పితో బాధపడుతూ పెద్ద సంఖ్యలో వైద్యం చేయించుకుంటున్నారు. ప్రతి ప్రైవేటు ఆస్పత్రులకు ముప్పై నుండి యాభై మంది రోగులు వైద్యం పొందుతున్నారు. చిన్న పిల్లలు జ్వరం, జలుబు, దగ్గుతో ఇబ్బందులు పడుతున్నారు. నందిగామలో వారం రోజుల క్రితం సముద్రాల మహా (22) అనే యువతి వైరల్ జ్వరంతో బాధపడుతూ చనిపోయిన విషయం తెలిసిందే. అదే రైతు పేటలో మరో మహిళ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. నందిగామ ప్రభుత్వాసుపత్రికి రోజు 200పైగా రోగులు వైరల్ జ్వరాలతో ఆస్పత్రికి వస్తున్నారు.

పరిసరాలు అపరిశుభ్రం వల్లే విష జ్వరాలు

నందిగామలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల విష జ్వరాలు ప్రబలుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైన్లు పూడికతీయక అపరిశుభ్రంగా ఉంటున్నాయి. రోడ్ల వెంట చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడ దర్శనమిస్తుంది. మురుగునీరు పారుదల లేక దుర్వాసన వస్తుంది. మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి.

ప్రజలు ఆందోళన

నందిగామలో మంచినీరుని వారానికి ఒకసారి సరఫరా చేస్తున్నారు. ఆ నీరు సైతం రంగు మారి రావటంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. నందిగామ చుట్టూ పక్కల గ్రామాల్లో సైతం శానిటేషన్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. అధికారులు నామమాత్రంగా స్పందిస్తున్నారేగానీ క్షేత్రస్థాయిలో పర్యటనలు జరపడంలేదు. ఇప్పటికైనా ఉన్నత స్థాయిలో అధికారులు స్పందించి నందిగామలో ప్రభలుతున్న విష జ్వరాలపై పూర్తిస్థాయిలో విచారించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు.

జ్వరాలతో బాధపడుతున్న రోగులు

సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఈ నెల 15న రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులంతా పని బంద్ చేసి పాల్గొనాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ పిలుపునిచ్చారు. కొండపల్లి ఖిల్లా రోడ్డు పెట్రోల్ బంకు వద్ద కొండపల్లి పెయింటింగ్ కార్మికులతో జరిగిన సర్వసభ్య సమావేశంలో మహేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పని చేయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15న విజయవాడలోని రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులంతా పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కొండపల్లి బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నూతన కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడిగా మొర దుర్గా ప్రసాద్ (శివమణి), వర్కింగ్ ప్రెసిడెంట్ పటమట శివ శంకర్, వైస్ ప్రెసిడెంట్ షేక్ చాన్ బాషా, సెక్రటరీగా మేచర్ల కిట్టు, జాయింట్ సెక్రటరీగా కంపా శ్రీను, కోశాధికారిగా షేక్ మహ్మద్, కో కోశాధికారిగా కట్టెపోగు రత్న కుమార్, కమిటీ సభ్యులుగా కె రమేష్, అహ్మద్ బాషా, కె రాజు, యం దేవదాసు, షరీఫ్, బాబు, బి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇ కొండలరావు, ఎస్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

భారీ వాహనాలతో బేజారు

● ప్రమాదకరంగా క్వారీ లారీలు, టిప్పర్ల ప్రయాణం

ప్రజాశక్తి-కంచికచర్ల : భారీ వాహనాలు పట్టపగలే కంచికచర్ల మండలంలో రోడ్లపై ప్రమాదకరంగా దూసుకుపోతున్నాయి. ముఖ్యంగా అధిక లోడుతో క్వారీ లారీలు, టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. టిప్పర్ల నుండి రహదారులపై జారిపడే డస్టు, కంకర, బూడిద వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పలు సందర్భాల్లో ప్రాణాలు కూడా గాలిలో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులపై ఈ పరిస్థితి తీవ్ర రూపం దాలుస్తోంది. పోలీసు, రవాణా శాఖల అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తుండడం విమర్శలకు దారి తీస్తోంది. కంచికచర్ల మండలం పరిసర ప్రాంతాల్లో ఇసుక క్వారీలతో పాటు గ్రానైట్ క్వారీలు, క్రషర్లు భారీ సంఖ్యలోనే నెలకొన్నాయి. వీటి నుండి రోజు విజయవాడ, జగ్గయ్యపేట తదితర ప్రాంతాలకు వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లు తదితర వాహనాల్లో డస్టు, కంకర, బూడిద ఓవర్ లోడుతో రవాణా అవుతుంటాయి. వాహనాల నుండి బూడిద, కంకర, ఇసుక రహదారులపై జారి పడకుండా టార్పాలిన్ పట్టాలు కట్టాల్సి ఉంది. రక్షణ చర్యలు పాటించకుండా యదేచ్ఛగా లారీలను రోడ్లపై తిప్పుతున్నారు. బూడిద, కంకర, ఇసుక రవాణా చేసే లారీలు, టిప్పర్ల కారణంగా దుమ్ము, ధూళి విపరీతంగా ఎగిసిపడుతూ వెనుక ప్రయాణించే వాహనదారుల కంటిలో పడటం, అదుపుతప్పి రహదారులపై పడిపోవటం, వెనుక వచ్చే వాహనాలు ఢీకొనటం జరుగుతోంది. టిప్పర్ల నుండి కంకర రోడ్డుపై పడుతున్నాయి. అవి కారు టైర్ల కింద పడటం, అదుపుతప్పి ఫల్టీలు కొట్టడం, డివైడర్‌ను ఢీకొట్టడం వంటివి జరుగుతోంది. ఇటీవల నందిగామకు చెందిన తల్లి కూతుర్లు ద్విచక్ర వాహనంపై ఇబ్రహీంపట్నం నుంచి నందిగామ వైపు వెళుతుండగా ముందు నుంచి వెళుతున్న లారీలో నుంచి డస్ట్ కళ్ళలో పడటం, కళ్ళు తుడుచుకునే లోపు వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోవటం క్షణాల్లో జరిగిపోయింది. ఈ ఘటనలో తల్లి కూతుళ్లు గాయాలతో బయటపడ్డారు. నిబంధనల ప్రకారం భారీ వాహనాలు, క్వారీ లారీలు, టిప్పర్లు వంటి రవాణా వాహనాలు పగటిపూట పట్టణంలో నుంచి ప్రయాణించడానికి వీల్లేదు. నిబంధనలు పాటించకుండా భారీ వాహనాలు యధేచ్ఛగా తిరుగుతున్నాయి. పోలీసు, రవాణా శాఖ అధికారులు స్పందించి, అధిక లోడుతో ప్రయాణించే క్రషర్ల లారీలు, టిప్పర్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

టిప్పర్ నుంచి జారిపడుతున్న ఇసుక

అధికారంలో ఉండగా కాలుష్యం కనపడలేదా? : జనసేన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

అధికారంలో ఉన్నప్పుడు వైసిపి నాయకులకు, మాజీ మంత్రి జోగి రమేష్‌కు కాలుష్యం కనిపించలేదా అని జనసేన నాయకులు పోలిశెట్టి తేజ ప్రశ్నించారు. గతంలో ఎన్‌టిటిపిఎస్ కాలుష్యానికి గురవుతుందని, నివారణ చర్యలు తీసుకోమని జనసేన, అఖిల పక్షాల తరపున ఎన్నో ధర్నాలు, పోరాటాలు, నిరసన దీక్షలు చేస్తే.. మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు సమాచారం ఇవ్వకపోగా అడ్డగోలుగా బయట వ్యక్తులకి బూడిద రవాణా చేసే అవకాశం కల్పించాలని విమర్శించారు. కనీసం ఎన్‌టిటిపిఎస్ యాజమాన్యంతో మాట్లాడి సియస్ఆర్ నిధులను కూడా విడుదల చేయడంలో సహాయపడలేదని తెలిపారు. వ్యక్తిగత దూషణలకు దిగకుండా కాలుష్య ప్రభావిత ప్రాంతాలకు స్థానిక లారీ ఓనర్లకు న్యాయం చేయడంలో దృష్టిపెట్టాలని కోరారు.

జగ్గయ్యపేట-2 ఎస్ఐగా శంకర్ నాయక్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట-2 ఎస్ఐగా శంకర్ నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పెనుగంచిప్రోలు, వత్సవాయి స్టేషన్లో ఆయన ఎస్ఐగా పని చేశారు. ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శేషగిరిరావు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఎపి విశ్వబ్రాహ్మణ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన స్వర్ణకార సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్రే శేషగిరిరావు (చిన్నా) నియామితులైన్నారు. ఈ సందర్భంగా చిన్నాకు పలువురు అభినందనలు తెలిపారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం మొగులూరు, చెవిటికల్లు గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టారు. దోమల మందు స్ప్రే చేయటంతోపాటు సైడ్ కాలవలలో పూడిక తీసి సున్నం, బ్లీచింగ్ చల్లారు. గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో నాని బాబు మాట్లాడుతూ నిర్దేశించిన స్థలంలోనే వ్యర్థాలు వేయాలని సూచించారు.

మహిళలకు కేన్సర్ పరీక్షలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

కెసిపి సిఎండి డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిర దత్ జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని బలుసుపాడు గ్రామంలోని శ్రీ గురుధాంలో వెలమాటి చంద్రమౌళి పర్యవేక్షణలో కెసిపి లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేకమైన క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుండి సీనియర్ వైద్యులు డాక్టర్ శ్రావణకుమారి, సీనియర్ గైనకాలజిస్ట్, డాక్టర్ రవిశంకర్, జనరల్ ఫిజీషియన్ అండ్ క్యాన్సర్ స్క్రీనింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రభాకర్, రేడియాలజిస్ట్ డాక్టర్ ప్రవల్లిక, గైనకాలజిస్ట్ డాక్టర్ రేణుక బలుసుపాడు గ్రామానికి వచ్చి వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంటేల వెంకటరమణ, కెసిపి సీఈవో రామకృష్ణ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మధుసూధన రావు, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

టిటిడి సభ్యుడిగా సుదర్శన్ వేణు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

టివిఎస్ మోటార్ కంపెనీ ఛైర్మన్ సుదర్శన్ వేణును తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పాలకమండలి సభ్యుడిగా నియమితులయ్యారు. ఇది టీటీడీ ట్రస్ట్ బోర్డులో ఆయన రెండవసారి పదవీకాలాన్ని సూచిస్తుంది. పదవీ ప్రమాణ కార్యక్రమంలో ఆయన తండ్రి వేణు శ్రీనివాసన్, ఆయన భార్య తారా వేణు కూడా ఉన్నారు. ఇటీవల టీవీఎస్ మోటార్ కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వేణు పదోన్నతి పొందిన తర్వాత ఈ నియామకం జరిగింది.

350 మందికి ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-గంపలగూడెం

స్థానిక వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు అధ్యక్షురాలు సముద్రాల జ్యోతి తెలిపారు. స్థానిక సీతారామ కళ్యాణమండపంలో ఆదివారం నిర్వహించిన ఈ శిబిరంలో 350 మంది రోగులు వైద్య సేవలు వినియోగించుకున్నారు. విజయవాడకు చెందిన డాక్టర్ కట్టమూడి హరీష్ ఎముకల నిపుణులు, డాక్టర్ జి కార్తీక,స్త్రీల నిపుణులు, డాక్టర్ యార్లగడ్డ ప్రసాద్ ఎంబిబిఎస్, డాక్టర్ పాతూరి పద్మావతి సేవలందించారు. రోగులకు అవసరమైన మందులు అందజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-వత్సవాయి

ఉపాధ్యాయ సమస్యలపై తన వంతు పనిచేస్తారని డిపిఆర్‌టియు మండల అధ్యక్షులు జక్కులూరి రవీంద్రనాథ్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జాన్ అన్నారు. ఆదివారం డిపిఆర్‌టియు సర్వసభ్య కార్యవర్గ సమావేశం స్థానిక జెడిపి హెచ్ఎస్ మక్కపేట స్కూల్లో జరిగినది. ఈ సమావేశంలో డిపిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పి.నాగరాజు, కంచికచర్ల మండల బాధ్యులు మురళీకృష్ణ పాల్గొన్నారు. డిపిఆర్‌టియు వత్సవాయి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎస్ కిరణ్ కుమార్, ఎస్ఎబిఎస్ జెడ్పిహెచ్ ఎస్ కన్నెవీడు, అధ్యక్షుడిగా జక్కు రవీంద్రనాథ్, ఎంపీపీ ఎస్ భీమవరం, ప్రధాన కార్యదర్శిగా షేక్ జాన్, ఎంపీపీ ఎస్ మక్కపేట కోశాధికారిగా అజ్మీర్, వెంకటప్పయ్య, ఎంపీపీ ఎస్ కన్నెవీడు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి వై.మల్లేశ్వరరావు వ్యవహరించారు.

శతాధిక వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-వత్సవాయి

పెనుగంచిప్రోలు గ్రామంలోని తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ అర్చకులు మర్రిబోయిన కాసులు భార్య వెంకట సుబ్బమ్మ (చిట్టెమ్మ) (125) ఆదివారం మృతి చెందారు. ఆమె భర్త కాసులు గతంలోనే కాలం చేశారు. చిట్టెమ్మకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. మనవళ్లు, మనవరాళ్లతో ఎంతో ఆనందంగా గడిపిన చిట్టెమ్మకు అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఆమె కన్నుమూశారు.

విమానాశ్రయంలో దుర్గమ్మ చిత్రపటాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో గన్నవరం విమానాశ్రయంలో అమ్మవారి రెండు భారీ చిత్రపటాలను ఆలయ ఈవో శీనానాయక్ ఆష్కరించారు. గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ప్రయాణికులకు, బయలుదేరే ప్రయాణికులకు అమ్మవారి దివ్య దర్శనం కల్పించడానికి ఫోటోలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విమానాశ్రయానికి ప్రయాణికులు చేరుకునే (అరైవల్) బ్లాక్‌లో ఒక భారీ చిత్రపటం, అలాగే బయలుదేరే (డిపార్చర్) బ్లాక్‌లో మరొక భారీ చిత్రపటాన్ని పెట్టామన్నారు. ఈ చిత్రపటాల ఆవిష్కరణ కార్యక్రమం లో ఆలయ ఉప ప్రధాన అర్చకులు శంకర్ శాండిల్య, అర్చకులు వెంపటి శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-గన్నవరం : ఎట్టకేలకు విజయవాడ రూరల్ మండలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికార యంత్రాంగం స్పందించింది. గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండల పరిధిలోని తొమ్మిది గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పరిరక్షించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు డిమాండ్ మేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా స్పందించి ప్రభుత్వభూముల ఆక్రమణల నిగ్గు తెల్చేందుకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. గత నెలలో జరిగిన ఎన్టీఆర్ జిల్లా సమీక్ష మండలి సమావేశంలో ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలంలో గల తొమ్మిది గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని లేఅవుట్లలోని కామన్ సైట్లను సైతం ఆక్రమించిన ఆక్రమణదారులు క్రయ విక్రయలు చేస్తూ అక్రమంగా డబ్బు గడిస్తున్నారని ఆరోపించారు. ఈ తొమ్మిది గ్రామాల్లోని లేఔట్లలో ఎక్కడా కామన్ సైట్ కనిపించడం లేదని సమావేశం దష్టికి తెచ్చారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని యార్లగడ్డ వెంకట్రావు అధికారులను కోరారు.

:కడవకొల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యాదిరెడ్డి

ప్రజాశక్తి-ఉయ్యూరు : కడవకొల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా యాదిరెడ్డి రామకష్ణప్రసాద్, ఊదర రామకృష్ణ ఎన్నికయ్యారు. వడ్డే బసరాజ్యం కమ్యూనిటీ హాల్లో ఆదివారం జరిగిన అసోసియేషన్ సభ్యుల సమావేశములో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన సేవాకార్యక్రమాలను వివరించి భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు నూతన కార్యవర్గం చేపట్టాలని సభ్యులు సూచించారు.

డిఎస్‌సి ఉద్యోగికి సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల : వివిధ రంగాలలో అభివద్ధి చెంది లక్ష్యాలను సాధించిన తరువాత పుట్టిన సామాజిక వర్గాలను విస్మరించకూడదని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు తెలిపారు. ఘంటసాల మండలం పాపవినాశనం దళితవాడకు చెందిన చిట్టూరి వీరాంజనేయులు మెగా డీఎస్సీలో ఉద్యోగం సాధించగా ఆదివారం సురేష్‌బాబు ఆయన ఇంటికి వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆంజనేయులు అందించారు. స్థానిక నేతలు మునిపల్లి బుజ్జి, జూనపూడి కిరణ్, మహిళా పోలీస్ నజరయ కుమారి, జి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - గుడివాడ : రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో ఉండి రౌడీషీట్ తొలగించుకోవాలని రూరల్ ఎస్.ఐ చంటిబాబు అన్నారు. ఆదివారం స్థానిక తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ రౌడీషీటర్లు ఎలాంటి గొడవలకు వెళ్లొంద్దని, వెళితే అరెస్టు చేస్తామన్నారు.

నిరంతరం యూరియా సరఫరా : కలెక్టర్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఇకపై జిల్లాలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అన్నారు. గుడ్లవల్లేరులో ఆదివారం ఒక ఎరువుల షాపును పరిశీలించిన ఆయన రైతులతో మాట్లాడారు. రైతుల అవసరాన్ని బట్టి యూరియా పంపిణీ చేస్తామని ఆయన చెప్పారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దన్నారు. యూరియా డిమాండ్ ఎలా ఉందని... తగ్గిందా... అని వీఆర్వో శాయన ప్రకాష్‌ను అడిగి తెలుసుకున్నారు. యూరియా డిమాండ్ కాస్త తగ్గిందని వీఆర్వో తెలిపారు. ప్రస్తుతం 258 బస్తాల యూరియా నిల్వ ఉందని సమాధానమిచ్చారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి యూరియా అందుబాటులో ఉందని, ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అవగాహన కల్పించామన్నారు. ఇంకా 15 టన్నుల యూరియా అవసరం ఉందని, సరఫరా చేస్తే జాగ్రత్తగా పంపిణీ చేస్తామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మరలా యూరియా వస్తుందన్నారు. రైతులకు కావలసినంత పంపిణీ చేస్తామని తెలిపారు. ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.**ప్రజాశక్తి-నందివాడ :** మండలంలో యూరియా సొసైటీల ద్వారా ఏ విధంగా అందుతుందనే విషయంపై ఆది వారం పుట్టగుంట గ్రామ రైతులను జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి సొసైటీకి యూరియా అందుబాటులో ఉండేందుకు కషి చేస్తున్నామని చెప్పారు. అనంతరం అరిపిరాల చేపల చెరువులను పరిశీలించారు. చేపల చెరువుకు కరెంటుకు ఎంత ఖర్చు అవుతుందనే వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గురుమూర్తి రెడ్డి, ఆర్ఐ గణేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు మండలంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్



చెక్కు అందిస్తున్న దృశ్యం

ఆలయాల ఆస్తుల పరిరక్షణకు చర్యలు : మంత్రి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆలయాల ఆస్తులను పరిరక్షిస్తూ ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుం టున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం గొడుగుపేటలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి గొల్లపూడిలో ఉన్న ఆస్తులను పరిరక్షిం చడంతో పాటుగా, ఆలయానికి ఆదాయం సమ కూర్చేలా ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు. విజయవాడ ఉత్సవ్ కమిటీ ప్రతినిదులు రూ.45 లక్షల చెక్కును ఆలయ అధికారులకు మచిలీ పట్నంలో ఆదివారం అందిం చారు. మచిలీపట్నంలోని గొడుగుపేట శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో ఉన్న 40 ఎకరాల భూమి అన్యాక్రాంతం చేస్తున్నారంటూ వస్తున్న వార్తలను మంత్రి కొల్లు రవీంద్ర ఖండించారు. దశాబ్దాలుగా భూముల ద్వారా ఆదాయం లేకుండా పోయిందన్నారు. దసరా సెలవులను పురస్కరించుకుని వైబ్రేంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ ఉత్సవాల ఎగ్జిబిషన్ నిర్వహణకు అవసరమైన స్థలాన్ని వారు వినియోగించుకోవడానికి అనుమతి కోరారని, దసరా ఉత్సవాలతో పాటుగా, విజయవాడ ఉత్సవాల నిర్వహణ కోసం 56 రోజులకు రూ.45 లక్షలు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. విజయ వాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్ , గొడుగుపేట వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ వడ్లమూడి లక్ష్మీనరసింహరావు పాల్గొన్నారు.

లంక వెంకటరత్నం చిరస్మరణీయులు

ప్రజాశక్తి-చల్లపల్లి : చిరస్మరణీయుడు లంక వెంకటరత్నం పలువురు వక్తలు కొనియాడారు. కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఇంచార్జ్ ఛైర్మన్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు లంక వెంకటరత్నం 25వ వర్ధంతి వేడుకలను కుమారుడు కొండలు ఆధ్వర్యంలో స్థానిక రాజేశ్వరరావు వికాస కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగ జరిగిన వర్ధంతి వేడుకల్లో వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు పాల్గొని లంక వెంకటరత్నం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. చల్లపల్లి లో కాంగ్రెస్ పార్టీ నేతగా జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక నేతగా గుర్తింపు పొందిన ఆయన చల్లపల్లి ఎంపీపీగా, జిల్లా పరిషత్ ఛైర్మన్ గా, ఇన్చార్జి ఛైర్మన్ గా పనిచేసి పేరు ప్రఖ్యాతులు సాధించారని అన్నారు. మాజీ ఎంపీపీ, లక్ష్మీపురం పిఎసిఎస్ ఛైర్పర్సన్ లంక సోమశేఖర ప్రసాద్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, మీర్ రిజ్వాన్, మోర్ల రాంబాబు పాల్గొన్నారు

రేషన్ దుకాణాల్లో కందిపప్పు కట్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పండగలకు సైతం కొందరి పేద కుటుంబాల ఇళ్లలో కందిపప్పు ఉడకటం లేదంటే ఏ మాత్రం అతిశయోక్తి లేదు. ప్రతి నెలా రేషన్ కింద ఇవ్వవలసిన కందిపప్పును కూటమి ప్రభుత్వం కట్ చేసింది. రేషనులో ఇవ్వవలసిన కందిపప్పు మొన్న వినాయకచవితికి వినియోగదారులకు ఇవ్వలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఈసారి దసరాకు కూడా ఇస్తారో... ఇవ్వరో తెలియని పరిస్థితుల్లో పీడీఎస్ అధికారులు ఉన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం పేదలకు ఇవ్వవలసిన కందిపప్పును మాత్రం ఇవ్వకుండా ఆదమరిచారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెట్లో కందిపప్పు ధర ఆకాశాన్ని అంటుతుంది. ఒక్కో ప్రాంతాన్ని బట్టి రూ.170నుంచి రూ.200వరకూ మార్కెట్లో ప్రైవేట్ దుకాణదారులు విక్రయిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తెల్ల రేషను కార్డు దారులకు ప్రభుత్వం రేషను దుకాణాల్లో కందిపప్పు రేషను ద్వారా పూర్తి స్థాయిలో ఇవ్వకపోవటంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడ్లవల్లేరు మండలంలో 15వేలకు పైగా కార్డుదారులకు 41రేషను దుకాణాలు ఉన్నాయి. బియ్యం 215 టన్నులను మండలంలో పంపిణీ చేస్తున్నారు. అర కిలో పంచదారతో పాటు కిలో కందిపప్పు చొప్పున రూ.70కే ఒక్కో కార్డుదారునకు అందించవలసి ఉంది. కందిపప్పును బియ్యం, పంచదారతో పాటు ఇస్తామని హామి ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. కాని అధికారంలోకి వచ్చాక పంపిణీ లేకుండా కందిపప్పును కట్ చేస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు.

పువ్వాడ ఎంపికపై అభినందనలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సిఐటియు కష్ణాజిల్లా 12వ మహాసభల్లో జిల్లా కమిటీ సభ్యుడిగా, ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ఉయ్యూరు టాక్సీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పువ్వాడ శివ రమేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సిఐటియు యూనియన్ అభివద్ధికి అలాగే ట్రాన్స్పోర్టు రంగా కార్మికుల సంక్షేమం కొరకు, సమస్యల పరిష్కారం కొరకు నిరంతర పోరాటం చేస్తానని రమేష్ స్పష్టం చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజీఅండ్‌ఎస్‌జి కళాశా లలో ఆదివారం పూర్వవిదార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వ హించారు. 1975-1978 డిగ్రీ చదివిన వారు ఎక్కడెక్కడో నివసిస్తూ వివిధ ఉద్యోగాలు, హోదాలు, వ్యాపారాల్లో స్థిరపడి 50సంవత్సరాల తరువాత చదువుకున్న కళాశాలకు చేరుకుని విద్యాభ్యాసం నాటి మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ వయస్సును కూడా లెక్కచేయకుండా ఉల్లాసం, ఉత్సాహంగా గడిపారు. ఈసందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు. ముఖ్య అతిధిగా కళాశాల కన్వీనర్ తాతినే ని శ్రీహరిరావు విచ్చేసి పూర్వ విద్యార్థులను అభినందించారు. సిద్దార్థ అకడిమిక్ ఆఫీసర్ ఎల్.కష్ణమోహన్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయ ణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్కుమార్, ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి, డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రినిపాల్ బాలభాస్కరరావు, వెంకటరాయుడు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 176వ ఉచిత శుక్లాల వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ మోహన్‌రావు 50 మందిని పరీక్షించి 21 మంది ఐఓఎల్ శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరికి అమరావతి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాజీటి అమరవాణి,గోళ్ళ వెంకటరత్నం, మలిశెట్టి చెంచు రాములు, దింటకుర్తి జ్యోతి, కుసుమ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గోళ్ళ ద్రోణ పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర చిరంజీవి యువత సభ్యులు బాదర్ల లోలాక్షనాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సమక్షంలో ఆయన కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా లో లక్ష నాయుడు చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలపడంతోపాటు శాలువా కప్పి సత్కరించారు. జనసేన మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు పూష డపు రత్న గోపాల్, ఇవి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మేరకనపల్లి నరేష్, మండల పార్టీ నాయకులు కోసూరు శివాజీ, గోళ్ళ శ్రీను పాల్గొన్నారు

ప్రతి ఇంటికీ హైజీన్ కిట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : రాజరాజేశ్వరి పేటలో డయేరియాను కట్టడి చేసే చర్యల్లో భాగంగా పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఇంటింటికీ మినరల్ వాటర్ సరఫరా చేస్తుండగా, ప్రతి ఇంటికీ హైజీన్ కిట్లు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 11 వార్డు సచివాలయాలు, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు సబ్బులు, హ్యాండ్ వాష్, పినాయిల్‌తో పాటు పది చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక కరపత్రాలతో డయేరియాపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఏ సహాయం కావాలన్నా, సమాచారం కావాలన్నా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (91549 70454) నంబరుకు కాల్ చేయవచ్చని సూచించారు.

రవీంద్ర భారతిలో 'గ్రాండ్ పేరెంట్స్ డే' వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

తమ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా బిడ్డలు పెరిగి వృద్ధిలోకి రావాలని పలువురు తల్లి దండ్రులు, తాతలు – అవ్వలు ఆకాంక్షించారు. రూరల్ మండలంలోని నున్నలో రవీంద్ర భారతి హైస్కూల్లో "గ్రాండ్ పేరెంట్స్ డే" వేడుకలు ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఆదివారం ఘనంగా జరిగాయి. తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు, తల్లిదండ్రులతో పిల్లలు సందడి చేశారు. నేతాజీ హైస్కూల్ మాజీ ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ తరాల మధ్య అనుబంధాలు పెంచడంలో, అంతరాలు తగ్గించడంలో తాతలు అవ్వల పాత్ర ఎంతో ముఖ్యమైందని భావించారు. రవీంద్ర భారతి విద్యాసంస్థల చైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ శాంతి, జోనల్ ప్రతినిధి రమేష్ పాల్గొన్నారు. సమావేశంలో విద్యార్థుల తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు పలువురు మాట్లాడుతూ తమ మనవలపై స్కూల్ యాజమాన్యం శ్రద్ధ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

అలరించిన సంగీత విభావరి

ప్రజాశక్తి-విజయవాడ

విశ్వశాంతి ఆర్ట్స్ అకాడమీ (గుంటూరు) ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గాంధీనగర్ కౌతాపూర్ణానంద కళావేదికలో "సప్త స్వరాలు" నాటి, నేటి మేటి చిత్రాల సంగీత విభావరి వీనుల విందుగా జరిగింది. ప్రముఖ గాయకులు మాస్టర్ గాదె రత్నారెడ్డి (సంస్థ అధ్యక్షులు), మాస్టర్ అట్ల రామకష్ణారెడ్డి (ప్రధాన కార్యదర్శి)లతో పాటు బైరా శివ పోతురాజు, జి.వి.ఎస్.నాగేశ్వరరావు, కె.రవికిరణ్, దయాకర్, వెంకటరమణ, పరమేశ్వరి, విజయలక్ష్మి వివిధ చిత్రాల్లోని సోలో, డ్యూయెట్ గీతాలు అలవోకగా, హాయిగా ఆలపించారు. లైవ్ ఆర్కెస్ట్రా– కీ బోర్డు : రవి, పాడ్స్ రమణ, తబలా వెంకట్ వ్యవహరించారు.

మాతృభాషపై విద్యార్థులకు అవగాహన

విజయవాడ : విద్యార్థులు మాతృభాష నేర్చుకోవడం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యం తెలుసు కుంటారని, పాఠ్యాంశాలు కూడా సులభంగా అర్థం చేసుకుంటారని తెలుగు టీచర్ వల్లభనేని సుమతి తెలిపారు. చదవటం మాకు ఇష్టం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆదివారం ఆమె విద్యార్థులకు అక్షరాలు నేర్పించడం, చదవటం, రాయటం, డిక్టేషన్ మొదలగు అంశాలులో శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాలతో కూడిన పదాలు నేర్చుకునే పుస్తకాలను అందజేశారు. గ్రంథాలయ అధికారిని రమాదేవి మాట్లాడుతూ మాతృభూమి, మాతృభాష మీద మక్కువతో వల్లభనేని వంశీ అమెరికాలో ఉండి కూడా ఇక్కడ విద్యార్థులకు ప్రోత్సహించి పుస్తకాలు అందించినందుకు వల్లభనేని వంశీకి, సుమతికి ధన్యవాదాలు తెలిపారు.

స్త్రీ శక్తితో సాధికారతకు సరికొత్త ఉత్తేజం

- లబ్ధిదారులతో ముచ్చటించిన కలెక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

స్వాతంత్ర్య దినోత్సవం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా అమలవుతోందని.. స్త్రీ శక్తితో మహిళా సాధికారతకు సరికొత్త ఉత్తేజం వచ్చిందని, లబ్ధిదారులు ఆనందంతో చెబుతున్న మాటలే ఇందుకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌ను సందర్శించి వివిధ మార్గాల్లో వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లోని మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. మీరు ఎక్కడికి వెళ్తున్నారు.. పథకం ఎలా ఉంది.. ఏమైనా సమస్యలున్నాయా.. మిమ్మల్ని ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా? అంటూ మాట కలిపారు. విద్యార్థులతోనూ ముచ్చటించారు. పథకం చాలా బాగుందని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేవంటూ ముఖంపై చిరునవ్వుతో బదులిచ్చారు. ఏవైనా ఇబ్బందులుంటే 1100 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేసి చెప్పొచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, ఉపాధి, ఇతర అవకాశాలకోసం ఆర్థిక భారం లేకుండా బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ సాధికారతతో సరికొత్త మైలురాళ్లను చేరుకుంటున్నారన్నారు. విద్య అనేది మనిషి జీవితానికి వెలుగునిస్తుందని.. బాలికా విద్యను కూడా ప్రోత్సహించేందుకు ఈ పథకం దోహదం చేస్తోందన్నారు. ప్రయాణ ఖర్చుల ఊసే లేకుండా తమ పనులను చక్కదిద్దుకుంటూ ఆర్థిక ప్రగతిలో భాగస్వాములవుతున్నారని.. ఇంత మంచి పథకం ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

ప్రయాణికులతో ముచ్చటిస్తున్న కలెక్టర్

ప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట :రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. మండలంలోని ముక్త్యాల గ్రామానికి చెందిన కొలగాని రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి జగ్గయ్యపేట వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిన విషయాన్ని తెలుసుకొన్న తన్నీరు నాగేశ్వరరావు ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులనున పరామర్శించారు. రమేష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ యువజన విభాగ అధ్యక్షుడు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, షేక్ నాగుల్ మీరా తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : ఆటో యజమానులతో పాటు లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్‌కు వాహన మిత్ర పథకాన్ని అమలు చేయాలని, దీని సాధన కోసం ఈ నెల18న ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు, సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎం.హనుమంతరావు కోరారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... మహిళలకు ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్క ఆటో, క్యాబ్ డ్రైవర్లందరికీ సంవత్సరానికి రూ.15 వేలు ఆర్థిక సహాయం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు మాట మార్చి ఆటో యజమానులకు మాత్రమే వాహన మిత్ర పథకం అమలు చేస్తామనటం సరికాదన్నారు. ఆటో యజమానులతో పాటు లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్‌కి వాహన మిత్ర అమలు చేయాలని కోరారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.25 వేలు ఆర్థిక సాయం ప్రకటించాలని, సిఎన్‌జి గ్యాస్ సబ్సిడీతో అందించాలని, జీవో 21 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల18న ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ర్యాలీలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

దసరా ఉత్సవాలకు భద్రత కట్టుదిట్టం

- రాజశేకరబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

ఇంద్రకీలాద్రిపై ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్న దసరా వేడుకలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఇంద్రకీలాద్రి దిగువన దసరా ఉత్సవ ఏర్పాట్ల పురోగతిని సీపీ ఇతర పోలీస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. వన్‌టౌన్ కెనాల్ రోడ్డు వినాయక టెంపుల్ వద్ద నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. దుర్గగుడి దిగువన ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బారిగేటింగ్ ఏర్పాటు చేసి యాత్రికులతో పాటు నగరవాసుల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. విఎంసీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెూల్డింగ్ ప్రదేశాలను పరిశీలించారు. హైదరాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం భవానీపురం, పున్నమిఘాట్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో పశ్చిమ జోన్ ఇన్‌ఛార్జ్ డిసిపి జి.రామకృష్ణ, పశ్చిమ ఎసిపి దుర్గారావు, సౌత్ ఎసిపి డి.పావన్ కుమార్, ట్రాఫిక్ ఎసిపి జె.రామ చంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కు పాదం మోపాలి : ఐద్వా

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాలంటూ ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐద్వా పశ్చిమ నగర కమిటీ మోటూరి హనుమంతరావు శ్రామిక భవనంలో వి. రమణమ్మ ప్రాంగణం, సంపర తులసమ్మ వేదికగా 14వ నగర మహాసభ నగర అధ్యక్షురాలు కె.శేషు మణి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో తొలుత తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యంకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కే.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపల్ జి కృష్ణవేణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు చదువు ఎంతో ముఖ్యమని, స్త్రీకి నిజమైన సంపద చదువు ఒక్కటేనని గుర్తించాలన్నారు. మహిళలు ఆర్థిక స్వాలంబనతో దేశాభివద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా హాజరైన కె.శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన మహిళలపై అత్యాచారాలు, హింస ఆగడంలేదన్నారు. రాష్ట్రంలో ఓ వైపు మద్యం ఏరులై పారుతుంటుంటే, మరోవైపు గంజాయి హెరాయిన్, కొకైన్ వంటి మత్తు పదార్థాల వినియోగం జోరుగా సాగుతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మత్తుపదార్థాలపై ఉక్కు పాదం మోపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. న్యూ ఆర్ఆర్ పేటలో మంచినీటి కాలుష్యాన్ని అరికట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఐద్వా పశ్చిమ నగర నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఆదిలక్ష్మి, అధ్యక్ష, కార్యదర్శులుగా విజయలక్ష్మి, వెంకటరత్నం, సహాయ కార్యదర్శిగా రమ, వరలక్ష్మి, ఉపాధ్యక్షులుగా కొండమ్మ, రత్నమని, కోశాధికారిగా మహాలక్ష్మిని నియమించడం జరిగిందని వెల్లడించారు

సభలో మాట్లాడుతున్న కె.శ్రీదేవి

కట్టా ఆశీర్వాదంకు నివాళి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

యుటిఎఫ్ రెడ్డి గూడెం మండల అధ్యక్షులు కట్టా రవిబాబుకి పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి కట్టా ఆశీర్వాదం (70) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆశీర్వాదం భౌతికకాయాన్ని ఎంఇఓ పి రమేష్, యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శులు బీసీహెచ్ సూర్య నారాయణ, భవాని, ఏలూరు జిల్లా కార్యదర్శి వీరకోటి, రెడ్డిగూడెం మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షులు ప్రకాష్, విస్సన్నపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు చాట్ల చంటిబాబు, మురళి కృష్ణ, టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత కుమార్, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.